
శ్రీ రామచంద్ర మిషన్ ®
సభ్యులకు మాత్రమే
ECHOES INDIA
సెప్టెంబర్ 2013
సంపుటి 6 సంచిక 5

# మణపాక్కము సమాచారాలు

**జూన్ 2013**

కన్హ మరియు బ్రహ్మాండ స్థల దస్తావేజుల పట్ల మాస్టర్ గారు ప్రత్యేక శ్రద్ధ చూపించడము వలన ఆ పనులలోకి నూతనోత్తేజము వచ్చింది. వారు దార్మీటరీ A కి వచ్చి మాట్లాడుతూ ఇలా చెప్పారు "నేను కూడా మీలాగే భూ స్వంతదారున్ని, మన ఉన్నతి కోసము ఇవన్నీ పరిష్కారమవ్వడానికి నేను కూడా మీలాగే ఉత్సాహముగా ఎదురుచూస్తున్నాను"




బాబూజీ గారి కొన్ని పుస్తకాలను మాస్టర్ గారు సో|| కమలేష్ కు ఇచ్చారు. వారు తన డైరీలను కూడా ఇచ్చి ఇవి విలువైన నిధి, భవిష్యత్తులో ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయుక్తమవుతాయని అన్నారు. "ఇవి ఎవరికైనా ఉపయోగపడుతాయని నేను ఎప్పుడూ అనుకోలేదు. కేవలము నాకు గుర్తుండడానికి వీటిని వ్రాశాను. " – అని మాస్టర్ అన్నారు. 1964 – 1994 వరకు మాస్టర్ డైరీలు వ్రాశారు, 1995 నుండి వారు తన దిన చర్యలను నేరుగా కంప్యూటర్ లోనే వ్రాస్తునారు.

ఒకరోజు ఉదయము 5 గం|| కి గాయత్రిలో మాస్టర్ గారు బాబూజీ గారి గది వెలుపల కూర్చొని దినచర్య వ్రాస్తున్నప్పుడు జరిగిన సందర్భము గురించి చెప్పారు. బాబూజీ చటుకున్న వెలుపలికి వచ్చి డైరీని తనకు చూపించమన్నారు. దానిని చూసి బాబూజీ "అరే, నేను చెప్పిన ప్రతీ విషయాన్ని నువ్వు వ్రాశావు. వీటిని నేనే గుర్తుంచుకోలేను, నువ్వెలా గుర్తించుకున్నావు?" అన్నారు. దానికి మాస్టర్ "ఫలానా తేదీలోకి నన్ను నేను చూసుకుంటాను, అంతా నా కళ్ళెదుట కనిపిస్తుంది" అని చెప్పారు. దానికి బాబూజీ గారు "దీనినే పరిశోధన అంటారు" .

అలా పడుకోగానే ఉన్నఫలానా నువ్వు ఎలా నిద్రపోతావు అని బాబూజీ తనను అడిగారు. దానికి మాస్టర్ "నా నుదుటి పై నుండి కళ్లపైకి నిద్ర వస్తున్నట్లు నేను ఊహించుకుంటాను" అని చెప్పారు. బాబూజీ ఇలా బదులిచ్చారు - " చూడు, పరిశోధన అంటే పేజీల కొద్ది సిద్ధాంతాలను వ్రాయడము కాదు. ఇది నిజమైన పరిశోధన."

తరువాత మాస్టర్ మాట్లాడుతూ "బాబూజీ గారితో ప్రయాణిస్తున్నప్పుడు నేను చాలా వరకు పనిని నేర్చుకున్నాను. వారు నన్ను పని చేయమని చెప్పి తను పరిశీలించేవారు. చాలా సార్లు నన్ను తన పక్కనే కూర్చోనమని ప్రాణాహుతి ప్రసారము చేస్తూ కలిసి పని చేసేవారము. తనతో ఇంకో పది సంవత్సరాలు కలిసి ఉన్నింటే బాగుండుననిపిస్తుంది. వారు 2006 లేదా 2007 వరకు ఉంటానని, నాతో ఉంటానని చెప్పారు, కానీ వారు చాలా సంవత్సరాల ముందే వెళ్ళిపోయారు."

**జులై 2013**

Many Lives, Many Masters పుస్తకాలని రచించిన బ్రయాన్ వీస్ "పూర్వస్థితికి వెళ్ళడము" గురించి వ్రాశారు, మాస్టర్ దానిని ఇంటర్నెట్లో కొన్ని నెలల కిందట చదివారు. బ్రయాన్ వీస్ Miracles Happen అనే కొత్త పుస్తకాన్ని వ్రాశారు, మాస్టర్ దీనిని చదవడము ప్రారంభించారు. ఇది మనుషులు రిగ్రెషన్ పద్ధతి ద్వారా గత జన్మలోకి వెళ్ళడము గురించి వ్రాసినది. మనమంతా ఒక్కటే, ఈ జన్మలో మన కలయికలు, సహచర్యము విధివశాత్తు జరిగినవి కావని, అవి ఎన్నో పూర్వ జన్మల నుండి కొనసాగుతున్నవని ఉదాహరణలతో వివరించారు – ఇది ఈ పుస్తక సారాంశము.

మాస్టర్ 2-3 పుస్తకాలని ఎన్నుకొని, పుస్తక పఠన సమయములో వీటిలో నుండి ఒక పుస్తకాన్ని తీసుకునేవారు. వారాంతాలలో ఒమేగా స్కూల్ నుండి ఇద్దరు విద్యార్థులు వచ్చి వారికోసము పుస్తకాలని బిగ్గరగా చదివి వినిపిస్తారు. వారు కళ్ళు మూసుకొని చదివేవాటిని వింటూ, వాటిపై దృష్టిసారిస్తారు. చదువుతున్నప్పుడు వారికి సవరణలు కూడా సూచిస్తారు.







## సింగపూర్ ధ్యాన కేంద్ర ప్రారంభోత్సవము

బుధవారము, జులై 3, 2013: “సింగపూర్ లో ఈ ధ్యాన కేంద్రానికై మనమంతా చాలా ఏళ్ళుగా వేచి ఉన్నాము ” అని మాస్టర్ చెప్పారు. తను చాలా వేకువనే లేచి వీడియో లింక్ ద్వారా సింగపూర్ అభ్యాసీలను కలవడానికి సిద్ధమయ్యారు. సింగపూర్ అభ్యాసీలను ముందుగా ధ్యానములో కూర్చోమని సూచించారు, ఆ తరువాత మాస్టర్ వారిని కలుస్తారని చెప్పారు. సత్సంగ్ అయిపోగానే మాస్టర్ తన ఆఫీసుకు ఆతృతగా నడుచుకుంటూ వచ్చారు. వారు సింగపూర్ అభ్యాసీలను పలకరించి ఒక అద్భుతమైన ఉపన్యాసాన్ని ఇచ్చారు, ఇందులో వారు “ట్వింకల్ ట్వింకల్ లిటిల్ స్టార్” చిన్నపిల్లల పాట గురించి చెబుతూ, “వజ్రాలు బయటినుండి కాంతిని వెదజల్లవు, వాటికి సంపూర్ణ అంతర్గత పరావర్తనము అనే స్వభావము ఉంది. వజ్రములోని కాంతి పూర్తిగా ప్రతిబింబిస్తుంది. ఈ విధముగా వజ్రము అద్భుతముగా, తేజోవంతముగా కనిపిస్తుంది. మనము ధ్యానము చేయవలసిన హృదయములోని తేజస్సు మరింత తేజోమయమవ్వడానికి, ప్రతిబింబించడానికి మనము కృషి చెయ్యాలి. అప్పుడే మనము నక్షత్రాల వలే తయారవుతాము”. తరువాత మాస్టర్ పిల్లలని ముందుకు రమ్మని పిలిచి – ప్రతీది లోనినుండి వృద్ధి చెందుతుందని, అందువల్ల ఆధ్యాత్మిక జీవితము కూడా అంతరంగము నుండి వృద్ధిచెందాలని చెప్పారు.

ఒకరోజు మాస్టర్ వేకువనే లేచి బయలులో కూర్చోవాలనుకున్నారు. వారు కొద్దిసేపు నిశ్శబ్దముగా కూర్చొని, తరువాత వార్తలు చదవమన్నారు. కానీ, కొద్దిసేపు తరువాత నో|| సత్బీర్ వచ్చారు, మాస్టర్ ఈ-మెయిల్స్ చూసుకోవడానికి వెళ్ళారు. దీనిని గమనిస్తే ఈ-మెయిల్స్ చూడడానికి వారిలోని ఆదుర్దా కనిపిస్తుంది. వారు ఎప్పుడూ పనికే ప్రాధాన్యత ఇస్తారు.

**బుధవారము, జులై 10, 2013**

ఉ|| 9 గం || కి మాస్టర్ దాదాపు 40 నిముషాలు సత్సంగ్ నిర్వహించారు, తరువాత వారు నాలుగు వివాహాలు ఒక నిశ్చితార్థము జరిపారు. వారు బాగా అలసిపోయినట్లు కనిపించారు, వెళ్ళి విశ్రాంతి తీసుకున్నారు. చినుకులు పడుతున్నందువలన ఆ రోజు సాయంత్రము మాస్టర్ వసారానుండి సత్సంగ్ నిర్వహించారు. సత్సంగ్ తరువాత 30 నిముషాల పాటు జోరుగా వర్షము కురిసింది.

త్వరలో రానున్న మాస్టర్ పుట్టినరోజు ఉత్సవాలకై 10,000 మంది సరిపడేలా సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మాస్టర్ ఇందుకు అవసరమైన బడ్జెట్ వివరాలు తనకు ప్రతిపాదించి అనుమతి తీసుకోమన్నారు.

చెన్నైలో వర్షాకాలము ప్రారంభమయ్యింది, ఒకరోజు రాత్రి మాస్టర్ వీల్ చేయిర్లో బయటకు వచ్చి జోరు వానను చూస్తూ ఆనందించారు. “ఇలా మంచి వాన రెండు గంటల పాటు పడి, మనకున్న నీటి సమస్యలను తీర్చాలని” వారన్నారు.

క్రమముగా మాస్టర్ ప్రతిరోజు ప్రశిక్షకులకు సిట్టింగ్ ఇవ్వసాగారు. తను చేసే పనులలో ఇది మొదటి పనిగా ఉండాలని వారి ఆకాంక్ష. ఈ పని పూర్తయ్యేవరకు ఏ పనీ తన దృష్టి మరల్చనట్లుగా వారు మనసు పెడతారు.


**శనివారము, జులై 13, 2013**

మాస్టర్ ఈ రోజు చాలా సిట్టింగ్స్ ఇవ్వవలసి ఉంది, ఉ|| 7:15 కి తను సిట్టింగ్స్ పూర్తి చేశారు. తరువాత వారి కంటికి చికిత్స ప్రారంభమైనది. L సుబ్రమణ్యం గారి సంగీతము వింటూ మాస్టర్ హెయిర్ కట్ చేయించుకున్నారు. అప్పుడే, తనకు బాగా దగ్గరివాడైన, ఒక అభ్యాసీ మరణించారని వార్త వచ్చింది. మాస్టర్ ముభావముగా, ఇంకో లోకములో ఉండిపోయారు. “ ఒక్క క్షణము ఇక్కడ, మరో క్షణములో ఎక్కడో – ఏవరికీ తెలియదు” అని మాస్టర్ చెప్పారు. తరువాత వారు ఒక గంట పాటు కళ్ళు మూసుకొని, శూన్యములోకి చూస్తూ, నిశ్శబ్దముగా

ఉండిపోయారు.

**ఆదివారము, జులై 14, 2013**

మాస్టర్ ధ్యాన మందిరానికి వెళ్ళాలనుకున్నారు, కానీ నిలకడగా లేని వారి ఆరోగ్య దృష్ట్యా డాక్టర్స్ వద్దన్నారు. వారి కాటేజీలోని సెంట్రల్ హాల్ వివాహ వేదికయ్యింది, వారు సత్సంగ్, 5 వివాహాలు జరిపారు.



సో|| సాంస్కృత్ కణ్ణన్ గారి గీతోపన్యాసానికి మాస్టర్ హాల్ లోకి వచ్చారు, ఇది ఒక గంట పాటు సాగింది. ఇప్పటి వరకు వారు గీతలోని 6 అధ్యాయాలు పూర్తి చేశారు. సెషన్ ముగించే ముందు మాస్టర్ కొన్ని వ్యాఖ్యానాలు చేసేవారు.

జులై 20న భార్గవ్ USA నుండి తిరిగి వచ్చారు. మాస్టర్ సంతోషముగా, “రా మానవడా, నీ కోసము ఎదురుచూస్తున్నాను” అన్నారు. వారు కొద్ది సేపు కుటుంబ సభ్యులతో గడిపి అక్కడున్న వారందరికీ సిట్టింగ్ ఇచ్చారు. తరువాత వారు సో|| ఉలిమైర్ మరియు సో|| ఆల్బర్టో తో వివిధ శిక్షణా కార్యక్రమాల గురించి చర్చించారు. మాస్టర్ వారినిలా అడిగారు, “అహంకారము లేకుండా ఎలా ఎదగాలి – ఇదే అసలు కిటుకు. పిల్లలని చూడండి, మూడేళ్ళ తరువాత వారిలో అహంకారము ప్రారంభమవుతుంది. తండ్రి ‘ఇది చెయ్యి’ అంటే, పిల్లాడు ‘నాకు తెలుసు’ అంటాడు. ప్రపంచాన్ని, సమాజాన్ని ఎదుర్కోవడానికి, ఎదుగుతున్న తొలి దశలో ఇది ఒక రకముగా ఆవశ్యకము అనిపిస్తుంది. కానీ ఇది మనకు మొదట్లో వచ్చే పాల పళ్ళ లాంటివి, అవి పోవాలి. ఇదే విధముగా, ఈ అహంకారము కూడా పరిపక్వము చెందాలి, లేదా ఇది నమ్రతగా మారాలి”

**సోమవారము, జులై 22, 2013 గురు పూర్ణిమ**

గురువు సమక్షములో ఉన్నప్పుడు అభ్యాసికి ఇది చాలా ముఖ్యమైన రోజు. ఆశ్రమము అభ్యాసీలతో నిండిపోయింది. మాస్టర్ త్వరగా తయారయ్యి, ఉదయాన్నే చాలా మంది అభ్యాసీలను కలిశారు. కన్హా శాంతి వనపు పెద్ద నమూనాను హైదరబాద్ టీమ్ మాస్టర్ వద్దకు తీసుకు వచ్చారు, వారు దానిని క్షుణ్ణముగా పరిశీలించారు. ఇది వారిని బాగా ఆకట్టుకుంది, వారు చాలా మంది అభ్యాసీలను పిలిచి వారికి అందులోని విశేషాలను తెలిపారు.

ధ్యాన మందిరములో మాస్టర్ సత్సంగ్ నిర్వహించి ఉపన్యసించారు. సహజమార్గము మనకు అంతులేని దీవెనలు ఇవ్వగలదు, కానీ వాటిని స్వీకరించే సామర్థ్యాము మనలో ఎంత ఉంది? “మిమ్మల్ని మీరు పరీక్షించుకోవడానికి వీరు మినహాయించకోకండి, మిమ్మల్ని అంచనా వేసుకోవడానికి, మీకు ఎఱుక ఉన్న, మీలో ఉన్న ఆ మురికితో కూడిన వాటిని, కనీసము ఇప్పుడైనా తరిమివేయ్యండి.” అని వారు చెప్పారు.

## మాస్టర్ గారి 87వ జన్మదిన ఉత్సవాలు

మాస్టర్ ఉదయాన్నే చాలా త్వరగా సిద్ధమయ్యారు. కిచెన్ టీమ్ తెచ్చిన ప్రసాదాన్ని ఆశీర్వదించి వారి అభ్యర్థన మేరకు కేక్ కట్ చేశారు. సో|| కృష్ణ, సో|| కమలేష్ ల కుటుంబ సభ్యులను మాస్టర్ కలిశారు. సూర్యోదయానికి మునుపే పెద్ద సంఖ్యలో అభ్యాసీలు మాస్టర్ కాటేజీ ముందు వేచి ఉన్నారు. మాస్టర్ తన బెడ్ రూమ్ లో ఉన్నారు, కాటేజీ వాలంటీర్లు అభ్యాసీలు మాస్టర్ ను కలవడానికి వారికి శుభాకాంక్షలు చెప్పడానికి లోనికి తీసుకువచ్చారు. మాస్టర్ బయటికి వచ్చి సత్సంగ్ నిర్వహించడానికి మునుపే కనీసము 250 మంది వారిని కలిసి ఉంటారు. మాస్టర్ తన వీల్ చేయిర్లో ధ్యాన మందిరానికి వచ్చారు. ఈ సంవత్సరము భండారా లేకపోవడము వలన, అందరినీ లోకల్ సెంటర్స్ లోనే ఉత్సవాలు జరుపుకోమనడము వలన – చెన్నై నుండి ప్రత్యక్ష ప్రసారాలకు ఒక వీడియో లింక్ ఏర్పరిచారు. సత్సంగ్, నూతన పుస్తకాల విడుదల, మాస్టర్ ఉపన్యాసము, అనౌన్స్మెంట్స్ తరువాత మాస్టర్ వెళ్ళవలసి ఉండగా, వారు మళ్ళీ మాట్లాడాలన్నారు. అందువల్ల రెండు ఉపన్యాసాలు ఇచ్చినట్లయ్యింది, భజనలు, అన్ని కార్యక్రమాలు








అద్భుతముగా, మణపాక్కములో మరియు మిగతా చోట్ల ఉన్న అందరికి ఉన్నతమైన భావనను కలిగించింది.

వారి మొదటి ఉపన్యాసములో వారు "ఆధ్యాత్మిక ప్రగతి కేవలము మన కొరకు కాదు, మన పిల్లలు మరియు సమాజాములో మన తోడుగా ఉన్నవారు కూడా పురోగమించాలి" అని చెప్పారు. "ఎంచుకోవడములో మనకున్న స్వాతంత్రము చాలా ప్రమాదమైనది, ఇది మనల్ని అన్ని రకాల చెడు నిందలకు లోనయ్యేలా చేస్తుంది... సహజమార్గము సరళమైనది, కానీ సరళముగా ఉండటానికి మనకు ధైర్యము కావాలి. మన హృదయములో ఉన్న దానిని చెప్పడానికి ధైర్యము కావాలి." – అని వారి ఉపన్యాసములో చెప్పారు.

వారి రెండవ ఉపన్యాసములో వారిలా అన్నారు, "మీరు లేకపోతే, నేను ఒంటరినన్న భావన కలుగుతుంది, ఉత్సవము ఆరంభమవ్వడానికి ముందే – మీరందరూ ఇక్కడికి కేవలము కొద్ది రోజులు ఉండటానికి మాత్రమే వస్తున్నారని, తరువాత మీరు వెళ్ళి పోయాక, నేను చాలా ఒంటరిగా ఉండాలన్న భావన కలుగుతుంది, ఈ భావన చాలా బాధగా ఉంటుంది. నాలో ఒంటరితనాన్ని పోగొట్టడానికి, నా ఆధ్యాత్మిక మార్గములో నాకొక తోడు కావాలి. వారు ఇక్కడ ఉన్నా లేకపోయినా వారి ఉనికిని నేను అనుభూతి చెందాలి."



ఉదయపు కార్యక్రమము తరువాత మాస్టర్ తన కాటేజీలో అభ్యాసీలను కలవసాగారు. మధ్యాహ్న సమయములో దాదాపు 50 మంది అభ్యాసీలు మాస్టర్ బెడ్ రూమ్ నిండుగా ఉన్నారు. అక్కడి వాతావరణము మారిపోయి, సునిశితత్వముతో నిండినది. ఉన్నట్లుండి మాస్టర్ సిట్టింగ్ ఇవ్వాలనుకున్నారు. రష్యన్ టీం వచ్చే వేసవిలో నిర్వహించే కార్యక్రమములో పాల్గొనాలని ఉందని మాస్టర్ అన్నారు. సహజముగా జరిగిన, ఆనందకరమైన అటువంటి కార్యక్రమానికి మాస్టర్ ఆరోగ్య పరిస్థితి ఆటంకము కాదు. బలహీనమైన ఆరోగ్యముతో కూడా ప్రయాణించాలనుకున్న వారి ఉత్సాహము చాలా మందిలో ఆనంద భాష్పాలు వచ్చేలా చేసింది.

సాయంత్రము ధ్యాన మందిరములో ఫ్లూట్ విద్వాంసుడైన సో|| శశాంక్ ఫ్యూషన్ పద్ధతిలో కచేరీ నిర్వహించారు. లైవ్ రిలే ద్వారా మాస్టర్ కచేరీని కొద్ది సేపు చూశారు. మాస్టర్ ఎప్పటిలాగే సినిమా చూసి రాత్రి 10 గం|| కి నిద్రకు ఉపక్రమించడముతో – ఆ రోజు ముగిసింది.

**గురువారము జులై 25, 2013**

మాస్టర్ తన ఆఫీసులో ఈ-మెయిల్స్ చూసుకుంటూ సత్సంగ్ ముగియడానికి వేచి ఉన్నారు. తరువాత మాస్టర్ సో|| కమలేష్





ఉపన్యాసాన్ని ఏకాగ్ర చిత్తులై విన్నారు. తరువాత మోల్డోవా ధ్యాన కేంద్ర వీడియో ప్రదర్శించారు. ధ్యాన కేంద్ర డిజైన్ అద్భుతముగా ఉంది. వంటశాల, భోజన వసతులు ఉన్నత ప్రమాణాలతో కూడి ఉన్నవి, వసతులు ఒక ఖరీదైన హోటల్ గది వలే ఉన్నవి, మాస్టర్ ధ్యాన మందిరము స్పేస్ షిప్ టేకాఫ్ తీసుకుంటున్నట్లుగా ఉందన్నారు. ఒక చిన్న సెంటర్ నుండి, కేవలము కొద్ది మంది అభ్యాసీల కృషితో ఇంత అద్భుతమైన ఆశ్రమాన్ని చూసి మాస్టర్, సో|| కమలేష్ చాలా ఆనందించారు. వీడియో తరువాత అక్కడున్న వారికి మాస్టర్ సిట్టింగ్ ఇచ్చారు. సిట్టింగ్ తరువాత వారి అనుభూతులను చెప్పమని మాస్టర్ అందరినీ అడిగారు. అందరూ తమ అనుభూతులని మాస్టర్ కి వివరించారు, అన్నీ విన్న తరువాత, మాస్టర్ "ఇది ఒక ప్రత్యేకమైన సిట్టింగ్ అని, ఎందుకంటే నేను ఒక ప్రత్యేక ప్రక్రియతో పని చేశానని" వివరించారు.

మాస్టర్ సాఫల్యము, వైఫల్యము గురించి మాట్లాడుతూ, "వైఫల్యాన్ని వ్యక్తిగత లక్షణాలకు ఆపాదించగలము. కానీ సాఫల్యాన్ని కాదు. నా సేల్స్ సమావేశాల్లో నేను సహకారము గురించి మాట్లాడేవాన్ని, కారు చక్కగా పని చేస్తున్నప్పుడు, అది ఎందుకు పని చేస్తుందో మనము చెప్పగలమా. చెప్పలేము. కానీ అది చెడిపోతే, అది చెడిపోవడానికి కారణాన్ని మనము తప్పకుండా చెప్పగలము. " అని వివరించారు.

**ఆగష్టు 2013**

చాంద్రమాన పంచాంగము ప్రకారము **ఆగష్టు** 2 శుక్రవారము మాస్టర్ పుట్టినరోజు. వారిని అనుకరిస్తూ ఈ రోజు కాటేజీలో అందరూ నీలి చొక్కా, ధోతీ వేసుకున్నారు. ఉదయము మాస్టర్ ప్రసాదాన్ని ఇచ్చి 50 మందికి లంచ్ ఏర్పాటు చేశారు. మాస్టర్ కాటేజీ ప్రాంగణములో అందరితో కలిసి భోంచేశారు.

**ఉత్తర అమెరికా ప్రశిక్షకుల సెమినార్ : ఆగష్టు 8 – 10**

8 వ తేదీ ఉదయాన మాస్టర్ బాగోలేకపోవడము వలన, ప్రశిక్షకులు మాస్టర్ కాటేజీ వెలుపల సమావేశమైనప్పటికీ, వారు రాలేని పరిస్థితి వలన , అందరూ ఆడిటోరియముకి తిరిగి వెళ్ళారు.

కానీ ఆ రోజు సాయంత్రము అందరినీ ఆశ్చర్యపరుస్తూ మాస్టర్ కాటేజీ బయటికి వచ్చి కూర్చున్నారు. ఉత్తర అమెరికా ప్రశిక్షకులు మాస్టర్ తో గడపగలిగారు, మాస్టర్ అందరితో మాట్లాడారు.

సో|| సంతోష్ శ్రీనివాసన్ మరియు 14 మంది ఫెసిలిటేటర్స్ తో కలిసి 140 మంది ప్రశిక్షకులకు 'డీపెనింగ్ ప్రిఫెక్ట్స్ ఎక్స్పీరియన్స్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సో|| కమలేష్ మూడు రోజులూ ప్రశిక్షకులకు ఉపన్యసించారు. ఆదివారము ప్రశ్నోత్తరాలతో ఈ కార్యక్రమము ముగిసింది.

**శుక్రవారము ఆగష్టు 9, 2013**

ఆశ్రమ సమీపములో ఉన్న ఒక ముస్లిం కుటుంబము, రంజాన్ చివరి రోజైన ఈద్ రోజున మాస్టర్ ఆశీస్సులు తీసుకోవడము ఆనవాయితీ. మాస్టర్ వారిని ఆహ్వానించి, పిల్లలని పలకరించి, స్వీట్స్, ప్రసాదము ఇచ్చారు. అక్కడున్న వారందరికీ వాటిని పంచి, సిట్టింగ్ కూడా ఇచ్చారు.

**ఉత్తర అమెరికా సెమినార్ : ఆగష్టు 11 – 17**

మాస్టర్ ఇచ్చిన "దురభిమానము ఆధ్యాత్మిక వృద్ధికి అతి పెద్ద అవరోధము" అనే అంశముతో – కెనడా మరియు ఉత్తర అమెరికా నుండి సోదర సోదరీమణులు కలిసి వచ్చారు. సో|| కృష్ణ, కమలేష్, రాబ్



క్లింగర్, కణ్ణన్, వినోద్ మరియు సోదరి ఎలిజబెత్ లను వక్తలుగా మాస్టర్ ప్రత్యేకముగా నియమించారు.

సో|| కమలేష్ మిషన్ సాహిత్యాన్ని చదవవలసిన అవసరాన్ని వక్కాణిస్తూ, మధ్యాహ్నము వేళల్లో మాస్టర్ రచనల్ని చదవమన్నారు. ఆది గురువుల రచనల ప్రాముఖ్యపు నేపథ్యాన్ని వారు వివరించారు.

ఈ గ్రూపు వారు ఆసక్తి ఉన్న యువకులకి సహజమార్గం గురించి









ఆగష్టు 15 భారత స్వతంత్ర దినోత్సవ సందర్భముగా సో|| కమలేష్ జాతీయ జెండా ఎగురవేశారు.



చర్చించడము, ఆధ్యాత్మికత పాత్ర, వారి యుక్త వయసులో ఇది ఎలా ఉపయుక్తమైనది, వారి జీవితములో మాస్టర్ పాత్ర అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు.

సో|| విక్టర్ కణ్ణన్ U-Connect (యునివర్సిటి కనెక్ట్) కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పరిచయము చేశారు. సో|| కృష్ణ లింగ ఉన్నత విద్య చదువుతున్న అభ్యాసీలను చురుకుగా ఉండమని కోరారు, ఇందువల్ల సహజమార్గం రాబోయే తరాలకు చేరుతుందని చెప్పారు.

చెన్నైలో ఎడతెరిపిలేకుండా వర్షాలు పడుతున్నవి, ఇవి ఆగష్టు 16న ఆగాయి. ప్రతి రోజు సాయంత్రపు సిట్టింగ్ తరువాత మాస్టర్ కాటేజీ గేట్లను అభ్యాసీలకై తెరుస్తారు. 16 సాయంత్రాన 8 ఏళ్ళ ఒక తెగువ గల అబ్బాయి మాస్టర్ ను "భగవంతుడు నీలో ఎందుకు దాగి ఉన్నాడు, తనకు తానుగా ఎందుకు వ్యక్తపరుచుకోడు?" అని అడిగాడు. అందుకు మాస్టర్, "భగవంతుడు దాగి ఉంటే, దాని వెనుక ఒక కారణము ఉండే ఉంటుంది. ఆ కారణము తెలిస్తే, వారు దాగి ఉండవలసిన అవసరము ఏముంది? "అని చెప్పారు. కేవలము మాస్టర్ మాత్రమే ఇంత అందమైన సమాదానాన్ని ఇవ్వగలరు.

17 సాయంత్రాన వారు చిరునవ్వుతో చాలా మంది పిల్లలతో కరచాలనము చేశారు. మాస్టర్ పిల్లల మధ్య ఉండటముతో వారందరూ చాలా సంతోషముగా ఉన్నారు. నిదానముగా ధైర్యాన్ని కూడగట్టుకొని పెద్దవాళ్ళు కూడా మాస్టర్ ని పలకరించి, స్వీట్స్ మరియు కానుకలు ఇచ్చారు. మిక్కిలి సహనముతో, ప్రశాంతముగా వారు అందరినీ స్వాగతించారు. సెమినార్ థీమ్ ను ఉద్దేశించి ఒక అభ్యాసీ "ప్రేమకు దురభిమానము వ్యతిరేకమా?" అని అడిగారు. మాస్టర్ వెంటనే "ప్రేమకు వ్యతిరేక పదము లేదు" అని బదులిచ్చారు. భగవంతుడికి విరుద్ధమైనది ఏదీ లేనట్లు, ప్రేమకు కూడా విరుద్ధమైనది ఏదీ లేదు అన్నారు.

మీరు ఎలా ఉన్నారు అని విచారించగా, "ఫరవాలేదు, కానీ ఎటువంటి ఫిర్యాదు లేదు" అని బదులిచ్చారు. వారి దర్శనము హృదయానికి హత్తుకునేదిగా, నిశ్శబ్దముతో నిండిపోయినది.

ఈ సెమినార్ జరిగినన్నాళ్ళు మాస్టర్ ఆరోగ్యము అంత బాగోలేదు. అందువల్ల ముందుగా ప్రణాళిక చేసిన సమావేశాలు, సత్సంగ్ లు అన్నీ రద్దు చేశారు, కానీ మాస్టర్ సమయానికి అనుగుణముగా ఎల్లప్పుడూ ప్రతిస్పందిస్తూనే వచ్చారు. వారి ఆరోగ్యము అనుకూలించినప్పుడల్లా వారు బయటకు వచ్చి, అభ్యసీలను కలవడము, ఇతరులు ఇస్తున్న భాషణలను పర్యవేక్షించడము, మొదలైనవి.... చేస్తూనే వచ్చారు. అభ్యాసీలకు నా అందుబాటు అక్కడ (బాబూజీ గారి వైపు చూపిస్తూ) నుండి ప్రభావితము అవుతుంది, ఇది మరింత పరిమితమవుతూ ఉంది అని చెప్పారు. అమితముగా అందుబాటులో ఉన్నదానికి ఎప్పుడూ విలువ ఉండదు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఉన్న అవకాశాన్ని ఉపయుక్తముగా వినియోగించుకోవాలని వారు సూచించారు.





## పూజ్య గురువర్యుల 87వ జన్మదిన వేడుకలు

ప్రియ గురువర్యుల 87వ జన్మదిన వేడుకల సందర్భంగా, దేశవంతటా పూర్ణదిన కార్యక్రమములు నిర్వహించబడ్డాయి. చాలా కేంద్రాలలో, ఉదయం ధ్యానముతో మొదటిరోజు ప్రారంభమైనది, యువ అభ్యాసులు, పిల్లలు నిర్వహించిన నాటికలు, నాట్యములతో కొనసాగింది. అభ్యాసి సోదర సోదరీమణులు పాడిన భజనల వలన ఒక ఆధ్యాత్మికమైన, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడినది.

తెరమీద ప్రియమైన గురువర్యులను చూసిన తక్షణం, అభ్యాసుల హృదయాంతరములలో ఒక రకమైన ఆనందం పరిఢవిల్లింది. చెన్నైలో జరుగుతున్న కార్యక్రమముల ప్రత్యక్ష ప్రసారం వలన, గురుదేవుల భౌతికపరమైన సామీప్యత అనుభవంలోనికి వచ్చింది. కొన్ని కేంద్రాలలో కేకు కొయ్యడం, పుట్టినరోజు గీతాలు పాడడం కూడా జరిగినది. దీని తర్వాత, విస్పర్స్ సందేశాలను చదవడం, పిల్లలు నిర్వహించిన నాటికలు, సాంకృతిక కార్యక్రమములు జరిగినవి.

చాలా కేంద్రాలలో మామూలు రోజులలో సత్సంగ్ కు హాజరయ్యే అభ్యాసుల సాధారణ సంఖ్య కంటే ఎక్కువ సంఖ్యలో అభ్యాసులు హాజరవ్వడం గమనించబడినది. అన్ని కేంద్రాలలో భాషణలు, నాటికలు, సామూహిక చర్చల ద్వారా సహజ మార్గపు వివిధ అంశాలైన మంచి నడవడి, శరణాగతి, విశ్వాసము, లక్ష్యము వ ంరియు మార్గముల ప్రాముఖ్యత వివరించబడింది. చాలా కేంద్రాలలో భాషణలు, నాటికలు, సామూహిక చర్చల ద్వారా గురువర్యుల జీవితంలో ముఖ్యాంశములు అభ్యాసులకు సమర్పించబడినవి.

అభ్యాసుల ఆలోచనలు సహజ మార్గపు లక్ష్యము, సాధనా పద్ధతులు మరియు లక్ష్యమును చేరుకొనే తపనలతో అనుసంధానమయ్యేటట్లు చర్చలు, పరస్పర ఇష్ఠాగోష్ఠులు చిన్న, పెద్ద కేంద్రాలలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు జరిగినవి. భారతదేశమంతటా ఉన్న వివిధ కేంద్రాలలో స్వయం పరిశీలన మరియు భక్తిపూర్వమైన అనుభూతి, ప్రేమ మరియు ఆంతరింగిక ఆనందములతో ఈ రోజు జరుపుకోబడినది.


Ahmednagar


Nagpur


Gondia


Solapur


Bhilwara


Jodhpur


Jaipur


Phulgaon


Madurai


Kolkata


Ranchi


Chikali






## పంజాబ్ లో మొదటి ఆశ్రమము – లూధియాన

లూధియాన–పఖోవల్ రోడ్ లో, లూధియాన రైల్వే స్టేషన్ నుండి 10 కిలో మీటర్లు, బస్ నిల్దాణం నుండి 6 కిలో మీటర్ల దూరంలో ఈ ఆశ్రమము ఉంది. 3 రెండంతస్తుల భవన సముదాయములతో, 2000 చదరపు గజములు నిర్మాణ వైశాల్యము గల ఈ ఆశ్రమమునందు మాస్టర్ కాటేజ్, ధ్యాన మందిరము, అభ్యాసులు బస, పిల్లల కేంద్రము, కార్యాలయము, వంట గది మరియు మరుగు దొడ్లు నిర్మించారు. 350 మంది అభ్యాసులు ధ్యానించుటకు వీలుగా ధ్యాన మందిరము నిర్మించబడినది. అమెరికా దేశములో ప్రత్యేక శ్రద్ధతో డిజైన్ చేయబడిన మరియు గురువర్యులచే ఆమోదింపబడిన గంట, ఈ ఆశ్రమమునందు కలదు.

ఈ ఆశ్రమము, జోనల్ ఇన్ చార్జ్ సోదరులు మేజర్ జనరల్ హర్భజన్ సింగ్ ( రిటైర్డ్ ) గారిచే, 300 మంది అభ్యాసుల సమక్షంలో, గురు పూర్ణిమ రోజైన, జులై 22న, ప్రారంభించబడినది. చెన్నై నుండి, వీడియో లింక్ ద్వారా, గురువర్యులు ఈ ఆశ్రమమును విడుదల చేసినట్లుగా ప్రకటించి, అభ్యాసులు వారి ఆధ్యాత్మిక పురోగతికి, ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోదరులు హర్భజన్ సింగ్ గారు సత్సంగమును నిర్వహించి, అభ్యాసులనుద్దేశించి ప్రసంగించారు. లూధియాన సెంటర్–ఇన్–చార్జ్ సోదరులు రామన్ కపూర్ గారు, ఈ అపూర్వ బహుమతినొసంగినందుకు గురువర్యులకు, పాలుపంచుకున్నందుకు అభ్యాసులకు మరియు స్వయం సేవకులకు కృతజ్ఞతలు తెలియజేసిరి. వాతావరణం ఆధ్యాత్మిక శక్తితో నింపబడినట్లు మరియు గురువర్యుల ఉనికిని అందరు అభ్యాసులు అనుభూతి చెందిరి.

## మనమదురై, తమిళ నాడు

చాలా సంవత్సరములనుండి శివగంగై జిల్లాలో ప్రశిక్షక సోదరులు రాధాకృష్ణన్ గారి ఇంట్లో మనమదురై కేంద్ర కార్యక్రమములు నిర్వహించబడుతున్నవి. సోదరులు నిత్యానందం గారు ఈమధ్యనే విరాళముగా ఇచ్చిన 33 సెంట్ల స్థలములో, 2400 చదరపు అడుగులలో ధ్యాన మందిరము, వంట గది, మరుగు దొడ్డి మరియు కార్యాలయములను నిర్మించిరి. గురువర్యుల అనుమతితో జూన్ 20వ తారిఖున **జోనల్–ఇన్–చార్జ్ సో||** టి.వి.విశ్వనాధ రావు గారు, మొదటి సత్సంగ్ ను నిర్వహించారు. పరిసర ప్రాంతములనుండి వచ్చిన సుమారు 200 మంది అభ్యాసులు ఈ సత్సంగ్ లో పాల్గొని, సాయంత్రపు సత్సంగ్ వరకు ఉండిరి.



## వడకందులం, తమిళ నాడు

గురువర్యుల జన్మదిన వేడుకలను జరుపుకొనుటకు మరియు క్రొత్తగా నిర్మించిన గురువర్యుల కాటేజ్ ప్రారంభోత్సవమునకు, వడకందులం, తిరునేల్వేలి, ధూతుకుడి మరియు కన్యాకుమారి కేంద్రములనుండి సుమారు 300 మంది అభ్యాసులు వడకందులం కేంద్రమునందు సమావేశమయ్యారు. గురువర్యుల శాశ్వత కాటేజ్ , దాని పైన అభ్యాసుల బస, తరగతి గది ఉన్న భవంతి ప్రక్కన అర్ధనిర్మితమైన శాశ్వత ధ్యాన మందిరము, మరుగు దొడ్లు మరియు గడ్డితో కప్పబడిన వంటగది, ఈ ఆశ్రమము యొక్క పూర్తి నిర్మాణము.

ఉ|| 8:30కు కాటేజ్ ఫలకము ఆవిష్కరించబడినది. మరియు ఉ|| 9 గంటలకు సోదరులు ఏ.పి.దురై గారిచే సత్సంగము నిర్వహించబడినది. దీని తర్వాత "దివ్యత్వపు అనుభూతిని ఆశ్రమమునకు మాత్రమే పరిమితం చేయకుండా, అన్ని చోట్ల దానిని ఎలా పొందగలము" అని గురువర్యుల భాషణను చదివి వినిపించిరి. దీని తర్వాత అభ్యాసుల ఆసు సంభాషణలు, సమూహ చర్చలు, ఆశ్రమ చరిత్రను గూర్చిన వీడియో ప్రదర్శన మరియు గురు పూర్ణిమ రోజు గురువర్యుల సంభాషణ ప్రదర్శనము జరిగినవి. సత్సంగ్ తో కార్యక్రమమును ముగించే ముందు ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరిగినది.

## పయ్యనూర్, కేరళ

గురువర్యుల సూచన మేరకు జులై 22న గురు పూర్ణిమ రోజున సోదరులు, జోనల్–ఇన్–చార్జి కే.యు.మోహన్ గారు ధ్యానమందిరపు పునాదిరాయిని పాతారు. 65మంది అభ్యాసులు హాజరవ్వగా, ఈ ఉత్సవం సత్సంగ్‌తో ప్రారంభమై, తరువాత పునాదిరాయిని పాతడం జరిగింది. ఆ తరువాత కొన్ని మొక్కలు నాటడం జరిగింది. అల్పాహారం తరువాత సమూహ చర్చ కొరకు, అభ్యాసులు ధ్యానమందిరంలో తిరిగి సమావేశమయ్యారు. సోదరులు, సెంటర్–ఇన్–చార్జ్ టి.వి.కున్ని కన్నన్ గారు, తమ ఆహ్వాన ప్రసంగంలో "పయ్యనూర్ ఆశ్రమ పురోగతిలో , నిర్మాణాన్ని ప్రారంభించిన ఈ రోజును ఒక మైలురాయి" అని పేర్కొన్నారు. జరగబోయే ఆశ్రమ నిర్మాణంలో ప్రతీఒక్క అభ్యాసి యొక్క హృదయపూర్వక చేయూతను ఆకాంక్షించారు. ఆయన ఇది గురువర్యులు ప్రసాదించిన ఒక బంగారు అవకాశమని అభివర్ణించారు.



## ఉదయిస్తున్న కాంతి కేంద్రాలు – జోరా, మధ్య ప్రదేశ్





చాలా సంవత్సరములనుండి 10 మంది అభ్యాసులు మాత్రమే ఉన్న జోరా కేంద్రము, మధ్య ప్రదేశ్ లోని రాట్లం కేంద్రమునకు దగ్గరగా ఉన్న ఒక చిన్న పట్టణము. జులై 12న సోదరి రుచి ఆధ్వర్యం వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమములో 75మంది పాల్గొని, సహజ మార్గములో చేరారు . జులై 24వ తేదీన గురువర్యుల జన్మదిన వేడుకలు జోరా కేంద్రములో క్రొత్త అభ్యాసులతో సహా జరుపబడినవి. ఆగష్టు 3, 4వ తేదేలలో సోదరులు జోనల్ –ఇన్–చార్జి ప్రభాకర్ దాస్ గారు కొంతమంది ప్రశిక్షకులు మరియు అభ్యాసులతో, జోరా, రాట్లం కేంద్రాలను పూర్ణ దిన కార్యక్రమములో పాల్గొన్నారు. 65 మంది క్రొత్త అభ్యాసులు జోరా కేంద్రము నుండి హాజరవ్వగా, మరికొంత మంది రాట్లం మరియు మాన్సూర్ కేంద్రాలనుండి హాజరయ్యారు. సోదరులు దాస్ గారు సహజ మార్గ సాధన పై ఇచ్చిన ప్రసంగము, ప్రెజెంటేషన్, ప్రశ్నలు–సమాధానముల కార్యక్రమము మరియు ప్రశిక్షకులతో ఇన్ఫార్మల్ సంభాషణలు అభ్యాసుల అన్ని సందేహాల నివృత్తికి ఒక మంచి అవకాశమును కల్పించాయి.

ఆగష్టు 9,10 తారీఖులలో, 26 మంది అభ్యాసులు మిషన్ లో చేరిరి. దీనివలన, కొన్ని దశాబ్దాలుగా డజన్ మంది అభ్యాసుల కంటే తక్కువగా ఉన్న కేంద్రము, ఒక నెల రోజుల లోపులో, 112 మంది అభ్యాసులు ఔత్సాహికముగా సహజమార్గమును తమ జీవన విధానముగా చేపట్టడం జరిగిన కేంద్రముగా మారినది. సదుపాయములను కల్పించు అభ్యాసి సోదరులు, చుట్టు ప్రక్కల కేంద్రాలనుండి వచ్చిన ప్రశిక్షకులు కనబరిచిన సోదర భావము మరియు జట్టుగా వారి పనితనము తలమానికమై నిలచినది.

### పరమకుడి, తమిళనాడు

2013 జులై 6,7వ తారీఖులలో 14 మంది అభ్యాసులు, ప్రశిక్షక సోదరులు అరుణాచలం (చెన్నై) గారితో, పరమకుడి, మనమదురై కేంద్రాలను సందర్శించారు. జులై 6వ తేదీన, పరమకుడి కేంద్రమునందు 25 మంది స్థానిక అభ్యాసులతో ఉదయం 11:30 గంటలకు సత్సంగ్ తో కార్యక్రమము ప్రారంభమైనది.

మధ్యాహ్న భోజనానంతరం అభ్యాసులందరు ఈ మధ్యనే ప్రారంభించబడిన మనమదురై కేంద్రములోని కొత్త ధ్యానమందిరమునకు ప్రయాణమయ్యారు. వీరందరినీ సోదరులు సెంటర్–ఇన్–చార్జ్ రాధాకృష్ణన్ గారు మరియు అక్కడికి ముందే చేరుకొన్న 70 అభ్యాసులు స్వాగతించారు. నిర్దేశించిన విషయములపై జరిగిన సమూహిక చర్చ, ధ్యానమందిరములో ఉత్కంఠభరితమైన వాతావరణమును సృష్టించింది. దీని తర్వాత సాయంత్రము 7:30కు సత్సంగ్ నిర్వహించబడినది. అభ్యాసులు రాత్రి బస కొరకు పరమకుడి కేంద్రమునకు ప్రయాణమయ్యారు.

ఆదివారము పరమకుడి, రామనాథపురం, సింగంపునరి, మధురై, శివగంగై, మానమధురై మరియు చెన్నై కేంద్రాలనుండి వచ్చిన 60 అభ్యాసులు, 7గురు ప్రశిక్షకులు ఉండిరి. సహజ మార్గపు మౌలికాంశములపై జరిగిన **ప్రశ్నోత్తర** కార్యక్రమము మరియు గురువు–లక్ష్యము–పద్ధతి పై జరిగిన ప్రశ్నోత్తర కార్యక్రమములలో అభ్యాసులు ఉత్సాహంగా పాల్గొనడం, నిర్వాహకులకు నిజంగా ప్రోత్సాహమును ఇచ్చింది. ఆ రోజు 3 సత్సంగ్ లు నిర్వహించబడ్డాయి. అన్ని తరగతి కార్యక్రమములు సోదరులు అరుణాచలం గారిచే ఏర్పాటు చేయబడి, నిర్వహించబడ్డాయి. ఈ తరగతి కార్యక్రమములు అభ్యాసులకు చాలా ఉపయోగకరముగా ఉండి, వారికి సహజ మార్గమునందు మరింత అవగాహన ఏర్పడడానికి దోహదం చేసాయి.

### బనశంకరి, బెంగుళూరు

సుమారు 110 మంది అభ్యాసులకు 2 జట్టులుగా జులై 13–14, ఆగష్టు 3,4 తారీఖులలో "మనన–సాధనేయ చింతన శిభిర" అనే కన్నడ కార్యక్రమము నిర్వహించబడినది. ఈ కార్యక్రమము సోదరులు బి. శ్రీనివాస గారిచే రచించబడి సహకరించబడినది. ఆయన దీనిని సోదరి వసంత కుమారి, సోదరులు డాక్టర్ కృష్ణమూర్తి, బి.జి.సుబ్రమణ్య గార్ల సహజ మార్గపు ప్రాధమిక అంశాలపై సోదాహరణ వివరణలతో మరియు వారి సహకారంతో నిర్వహించారు. టాపిక్, దానితో పాటు కొన్ని ప్రశ్నలు అభ్యాసులకు ఇవ్వబడడంవలన, సాధన లోని సున్నితమైన అంశాలను అభ్యాసులనుండి బయటికి తీయుటకు, వాటిని అందరిలో చర్చించుటకు మరియు ప్రెజెంట్ చేయుటకు సహకరించినది. వివరణ మరియు నిర్వాహకులచే సందేహ నివృత్తి, గురువర్యుల ఉపమానాలు మరియు ప్రశ్నలు–సమాధానముల కార్యక్రమము అభ్యాసుల అన్ని సందేశాలను నివృత్తి చేయడంలో సహాయపడినవి. ఈ కార్యక్రమపు నిర్వహణ పై వచ్చిన అభిప్రాయ సేకరణ ప్రోత్సాహకరముగా ఉన్నది. ఈ కార్యక్రమము అభ్యాసులలో లక్ష్యమును చేరుకోవలననే తపనను వేగవంతం చేయడానికి సహాయపడినది.



## యువత కార్యక్రమములు

### ముంబయి, మహరాష్ట్ర

క్రొత్తగా ఏర్పడిన శిక్షణా తరగతి గదిలో, 2013, ఆగస్ట్ ౩వ తారీఖున సోదరులు మోహన్ దాస్ హెగ్డే గారు నిర్వహించిన "సహజ మార్గమునందు నీ ఆసక్తిని పదిలపరచుకో మరియు చైతన్యపరచుకో" అను శిక్షణా తరగతికి ముంబయి మరియు పుణే కేంద్రములనుండి 63 మంది యువ అభ్యాసులు హాజరయ్యారు.

పరిచయ కార్యక్రమమనంతరం ఒక వాగ్దానాన్ని ఎవరికి వారు తమ తమ దినచర్య పుస్తకములలో వ్రాసుకొని, దానిని అమలుచేయుటకు ఈ శిక్షణలో పొందిన తర్ఫీదును ఉపయోగించుకోవలెనని సూచించారు. తరువాత "సమతుల్య జీవితము యొక్క ఆవశ్యకత" అను అంశముపై ప్రెజెంటేషన్ మరియు "దైనందిన సాధనలో ఇష్టమును పెంచుకో" మరియు "ముద్రలు లేని జీవితమును ఎలా గడపవలెను" అను అంశములపై సామూహిక చర్చలు జరిగినవి. ఈ చర్చలవలన అభ్యాసులు తమ దైనందిన సాధనలో ఇష్టమును పెంపొందించుకొనే ఆశక్తికరమైన ఉపాయములను పొందే అవకాశము కల్గినది. సోదరులు హెగ్డే గారు సహజ మార్గపు సాధనాంశములతో కార్యక్రమమును ముగించిన తరువాత సాయంత్రము సత్సంగము జరుపబడినది.

### భిల్వార, రాజస్థాన్

2013, జులై 28వ తారీఖున 15మంది అభ్యాసులు హాజరవ్వగా, ఒక యువ అభ్యాసి సమావేశ కార్యక్రమము జరిగింది. "మనం మన దైనందిన జీవితమును గురువర్యుల స్మరణ లో ఎలా గడపవలెను" అనే అంశముపై వారు చర్చించుకొన్నారు. కొంతమంది అభ్యాసులు ఈ విషయముపై తమ అనుభవములను పంచుకొనిరి. ఈ విషయములకు సంభందించిన అంశములను మన సంస్థ గ్రంథ సంకలనం నుండి చదవడం మరియు తమ అనుభవాలను పంచుకొనుటకు వళ్ళీ సమావేశం అయ్యేంతవరకు ప్రతిఒక్కరు నిరంతర స్మరణలో ఉండుటకు ప్రయత్నించాలని ప్రణాళిక వేసుకోవడం జరిగింది.



### శ్రీ గంగానగర్, రాజస్థాన్

"వ్యక్తిగత క్రమశిక్షణ" అనే అంశముపై నిర్వహించిన కార్యక్రమములో 15 మంది అభ్యాసులు పాల్గొన్నారు. ఈ విషయంపై ఒక వీడియో క్లిప్పింగ్ చూపబడినది, దీని తర్వాత "ఎవరైతే క్రమశిక్షణను కల్గి ఉంటారో అతడే నిజమైన శిష్యుడు" అనే బాబూజీ గారి వ్యాఖ్యతో చర్చ ప్రారంభించబడినది. నిజమైన జీవిత లక్ష్యమును సాధించుటకు మరియు స్వయంక్రమశిక్షణను పెంపొందించుకొనుటకు, దైనందిన సాధనను క్రమం తప్పక చేయడం మరియు దశ నియమములను పాటించడం ఉపయోగపడతాయని, చర్చానంతరం పేర్కొనబడినది.

### కోల్కత, పశ్చిమ బెంగాల్

కోల్కత మరియు దాని చుట్టుప్రక్కల కేంద్రాలైన రాణిగంజ్, అసన్సోల్, ఝార్ఖ్రమ్ మరియు దుర్గాపూర్ లనుండి సుమారు 40 మంది అభ్యాసులు బాబూజీ మెమోరియల్ ఆశ్రమము, కోల్కతనందు 2 రోజులు నిర్వహించిన యువత కార్యక్రమమునకు హాజరయ్యిరి. ఈ కార్యక్రమము సాయంత్రపు సత్సంగ్ తో ప్రారంభమై, తరువాత "పాస్ ఇట్ ఆన్" అనే రాగం ఆధారంగా రూపొందించిన పరిచయాత్మక తరగతి కార్యక్రమము జరుపబడినది. "ఆంతరంగిక మరియు బాహ్య జీవన సమతుల్యము" అనే శీర్షికలో భాగంగా అభ్యాసుల బృందం చేసిన దశ నియమముల నటనాప్రదర్శనము, దశ నియమములను పాటించుటకు గట్టి ప్రయత్నములను జరుపుటకు ఉత్తేజితులను చేసినది. సహజ మార్గ సాధనకు సంబందించిన మౌలికాంశాలపై గురువర్యుల భాషణలనుండి ఎన్నుకోబడిన భాగాలను, తరువాతి రోజు ఉదయం, మధ్య మధ్యలో నియమిత సమయం సేపు ఆపుతూ, ప్రదర్శించడంవలన, ఆ నియమిత సమయ వ్యవధిలో అభ్యాసులు వారు విన్నదానిని సింహావలోకనం చేసుకొనుటకు వీలైనది.



మన జీవితములయందు సమతుల్య జీవన విధానముయొక్క ప్రాముఖ్యతను "ఎ మార్బుల్ అండ్ పైప్స్ రేస్" నందు ఎలుగెత్తి చూపబడినది మరియు "2 నిమిషములు మాత్రమే" కార్యక్రమము ప్రతీ పోటీదారుడుని ఇచ్చిన అంశముపై 2 నిమిషములు మాట్లాడవీలుకల్పించినది. ఈ కార్యక్రమము సాయంత్రపు సత్సంగ్ తో ముగిసినది, దీని తరువాత అభిప్రాయ సేకరణ జరిగినది.



### ముంబాయ్–అలిభాగ్ కు ప్రయాణం

జూన్ 15వ తేదీన 45మంది అభ్యాసులు మరియు కొంత మంది ప్రశిక్షకులు, పన్వేల్ ఆశ్రమము నుండి అలిభాగ్ కు బయలుదేరి వెళ్ళారు. ఈ ప్రయాణపు ముఖ్య ఉద్దేశ్యము, ఒకరినొకరు తెలుసుకొనుటకు మరియు గురువర్యుల నిరంతరణ స్మరణలో కాలం గడుపుటకు. వేదికాస్థలమునకు చేరుకొన్న తరువాత గురువర్యుల భాషణ ప్రసారితం చేయబడినది, దీని తరువాత దశనియమములపై "ఐస్ బ్రేకర్" కార్యక్రమము నిర్వహించబడినది. అలిభగ్ పట్టణ ప్రాంతంలో

...contd.

మధ్యాహ్న భోజనానంతరం, మధ్యాహ్న సమయం సముద్ర తీరములో గడిపారు. రాత్రి భోజనము తరువాత సోదరులు ఐచాక్ అడిజిస్ గారి విడియో ప్రదర్శించబడినది, అలసిపోయిన యువత నిద్రపోయారు.

అభ్యాసి సోదరులందరు సోదరుడు టిల్లు ఫార్మ్ హౌస్ లో, అభ్యాసి సోదరిలందరు సోదరి పెనా షా ఇంట్లో బస చేసిరి. తరువాతి రోజు సత్సంగవు పునరుత్తేజపరిచేదిగా ఉండినది, దీని తరువాత " ఒక అభ్యాసి తనను తాను ఎలా అంకితం చేసుకోగలడు, సాధనలో మరియు ఆశ్రమం పనిలో వ ఎరింతగా ఎలా పాలుపంచుకొనాలి" అనే అంశములపై చర్చాగోష్టి జరిగినది. ఈ సెషన్ తరువాత, తిరుగు ప్రయాణంలో ఆ పరిసర ప్రాంతములో ఉన్న ఇంకొక చిన్న కేంద్రము నగొథనె ను సందర్శించిరి.



## నూతన నియామకములు

**సెంటర్-ఇన్-చార్జ్**

సోదరులు గౌరీ శంకర్ ద్వివేది
మీర్జాపుర్, ఉత్తర ప్రదేశ్

సోదరులు దిలీప్ కుమార్ సింగ్
ఫతేపూర్, ఉత్తర ప్రదేశ్

సోదరులు ప్యారె లాల్
మొఘల్సరాయ్, ఉత్తర ప్రదేశ్

సోదరులు రవి కుమార్ జైన్
రోబర్ట్స్ గంజ్ (సోనిభద్ర), ఉత్తర ప్రదేశ్

సోదరులు జె.కె.మెహ్రోత్ర
బహ్రైచ్, ఉత్తర ప్రదేశ్

సోదరులు నరేష్ ఛవ్ర
ధన్బాద్, జార్ఖండ్

సోదరి ఎలిజబెత్ డెన్లీ
డైరెక్టర్, హిస్టరీ మరియు ఆర్కైవ్స్ డిపార్ట్మెంట్

## ఆహ్వానము

సంపాదకీయ వర్గము, అభ్యాసులను మరియు వారి పిల్లలను సృజనాత్మకమైన విషయాలను ఆలోచించి, ముద్రణా విభాగమునకు తమ వంతుగా ఇచ్చేందుకు ఆహ్వానిస్తున్నారు.
పంపబడేది ఈ క్రింది వాటిలో ఒకటి లేదా ఒకటి కంటే ఎక్కువ విభాగాలకు చెందిఉండవచ్చును.
విభాగములు :

- ఆర్ట్, కొలాజ్, పెయింటింగ్ లేదా మీ స్వంత సృజనాత్మక శక్తి తో చేసిన ఏ విధమైన ఆర్ట్ పని.
- మీరు స్వంతంగా తీసిన ఫోటోగ్రాఫ్ లు.
- అడోబ్ ఫోటోషాప్ ను ఉపయోగించి సృష్టించిన డిజైన్ కంపొజిషన్ లేదా అలాంటి సాఫ్ట్ వేర్. – ఇమేజ్ ల యొక్క మూలములతో లేదా ఈ రకమైన ఆర్ట్ పని ఆ రకమైనవి

దరఖాస్తులను ముద్రణా డిపార్ట్మెంట్ పరిశీలించి, కొన్నింటిని పుస్తకవులపై కవర్ గా, ఆడియొ-వీడియో ముద్రణకు ఉపయోగించుటకు ఎన్నుకొంటుంది. మనము మన ఎంట్రీలను పంపిన వెంటనే, ముద్రణా పరమైన అనుమతిని, స్పిరిచువల్ హైరార్కీ పబ్లికేషన్ ట్రస్ట్ కు ఇచ్చినట్లే.
వీటిని ఈ క్రింది విధంగా షేర్ చేయవచ్చు(పంపవచ్చు)

- లో-రిసొల్యూషన్ డిజిటల్ కాపి (<1MB) ఈ-మెయిల్ design@shpt.in కు పంపుట ద్వారా. మన పని ఎన్నుకోబడితే హై-రిసొల్యుషన్ ఫైల్ అడగబడుతుంది.
- క్రింద ఇవ్వబడిన చిరునామా కు తంతి ద్వారా పంపుట ద్వారా "
  *డిజైన్ టీమ్*
  *స్పిరిచువల్ హైరార్కీ పబ్లికేషన్ ట్రస్ట్*
  *అడ్మిన్ బిల్డింగ్, బాబూజీ మెమొరియల్ ఆశ్రమం*
  *మనపాక్కం, చెన్నై* – 600 025

మీ పేరు, వయసు (పిల్లలైతే), అభ్యాసి ఐడి (తల్లిదండ్రుల ఐడీ , ఒకవేళ పిల్లలు సబ్మిట్ చేస్తే), సెంటర్ పేరు, చిరునామ, ఫోన్ నెంబరు, వ ఎరియు ఇ-మైల్ అడ్రస్. మీ డిజైన్ ఎన్నుకోబడితే డిజైన్ టీమ్ మీతో సంబందంలో ఉంటుంది.

## గురువర్యుల ఆరోగ్యముపై – సమీక్ష

ప్రియమైన సోదర సోదరీమణులారా !

నేను గురువర్యుల ఆరోగ్యముపై మీకు వివరణ ఇవ్వక చాలా కాలయయ్యింది. ప్రస్తుతం ఇస్తున్న చికిత్సకు గురువర్యులు చక్కగా ప్రతిస్పందిస్తున్నారు. కాని, మందులవలన సైడ్ ఎఫెక్ట్ పెరిగి ఆయనను నీరసింపజేతున్నవి.

ఆయన ఫిజియోథెరపీని, ప్రతీరోజు చేయించుకుంటున్నారు. అన్ని పరీక్షలు సాధారణ స్థాయిలో ఉన్నవి.

దయచేసి ఆయన సంపూర్ణ ఆరోగ్యముకొరకై ప్రార్థించండి.

మీ ప్రార్థనలు ఆయనకు ఉపయోగపడుతున్నందుకు ఆయన వ ఎందరకు కృతజ్ఞతలను తెలియజేస్తున్నారు.


మీ మంచి నడవడిక గల

డాక్టర్. నట్వర్ శర్మ.

# నూతన ప్రచురణలు




ఇన్స్పిరేషన్స్
DVD ఇంగ్లీష్




ఏ రేర్ ఆపర్చునిటీ
DVD ఇంగ్లీష్




ఇన్వర్టెండో
DVD ఇంగ్లీష్



ఒన్ వరల్డ్ ఒన్ హ్యూమానిటీ
DVD ఇంగ్లీష్



డిసిప్లిన్ & బ్రదర్ హుడ్
DVD ఇంగ్లీష్



దశాదేశాలపై వ్యాఖ్యానము &
రాజయోగ ప్రభావము
MP3 – ఇంగ్లీష్




దశాదేశాలపై వ్యాఖ్యానము &
రాజయోగ ప్రభావము
MP3 – తమిళము




దశాదేశాలపై వ్యాఖ్యానము &
రాజయోగ ప్రభావము
MP3 – హిందీ



సత్యోదయము
MP3 – తమిళము



విస్డమ్ టు వండర్
ఇంగ్లీష్



స్పైడర్స్ వెబ్ Vol-3
ఇంగ్లీష్




వారి అడుగు జాడలలో - Vol 3
తెలుగు



నా స్మృతి పథంలో
హిందీ




హార్ట్ స్పీక్ – 2003
తమిళము


టేల్స్ ఆఫ్ వండర్ Vol-1
కన్నడ



ప్రిఫెక్ట్స్ డైరెక్టరీ



ద హార్ట్స్ అడ్వెంచర్

## ఈరోడ్ ఆశ్రమము, తమిళనాడు

## కాంతి కేంద్రము





ఈరోడ్ మొట్టమొదటి అభ్యాసీ కోయంబత్తూర్ నుండి బదిలీ అయ్యి వచ్చారు. తను ఈరోడ్ లో మొదటి అంతస్తులో ద్యాన మందిరము ఉండేలా స్వంత గృహాన్ని నిర్మించుకున్నారు, ఇలా ఫిబ్రవరి 1982లో ఈరోడ్ సెంటర్ ప్రారంభమైనది. వీరే తరువాత 1993లో మొట్ట మొదటి ప్రిసెప్టర్ అయ్యారు. అబ్యాసీలు పెరిగినప్పుడు వారు ద్యాన మందిరాన్ని తన ఇంటి వెనుక ప్రాంగణములో 200 మందికి సరిపడేలా ఒక గుడారాన్ని నిర్మించి అక్కడికి మార్చారు.

నవంబర్ 3, 2000 సం||లో మాస్టర్ ఈరోడ్ ని ప్రత్యేకించి దర్శించారు. వారు అక్కడ సత్సంగ్ నిర్వహించారు, వారున్న కోద్దిపాటి సమయానికి అందరూ తమ హృదయాలలో ఆశ్రమ స్థల అవసరాన్ని గుర్తించారు. కొన్నాళ్ళకే ఆత్తాయం పాళ్యములో స్థలాన్ని కొన్నారు, ఇది జాతీయ రహదారి 47లో భవానీ మరియు పెరుందొరై మధ్య ఉంది.

అక్టోబర్ 24, 2001న 7 ఎకరాల ఆశ్రమ స్థలము సొసైటీ పేరు మీద రిజిస్ట్రేషన్ అయ్యింది, 2.38 ఎకరాలు ఆశ్రమానికి, మిగతాది అభ్యాసీలకై కేటాయించుకున్నారు. 250 మంది అభ్యాసీలకు సరిపడేలా 60x40 వైశాల్యములో గడ్డితో ఉన్న ఇంటి కప్పుతో కూడిన ధ్యానమందిరాన్ని డిసెంబర్ 2001లో నిర్మించారు. పాత కాలపు టైల్స్ తో నిర్మించబడి ఉన్న భవనాన్ని మాస్టర్ కాటేజీలా వాడారు, ఇప్పుడు దీనికి అవసరమైన అన్ని హంగులూ ఉన్నాయి.

ఏప్రిల్ 1, 2002 నా మాస్టర్ రేజిస్ట్రేషన్ కై ఈరోడ్ వచ్చి ఇక్కడ రెండు రోజులు బస చేశారు. "ఈరోడ్ ఆశ్రమము చుట్టుపక్కల సెంటర్లకి కేంద్రములా అవుతుంది" అని మాస్టర్ చెప్పారు. ఇందుకు అనుగుణముగా ప్రతి నెలా రెండవ ఆదివారము చుట్టుపక్కల సెంటర్ల నుండి అబ్యాసీలు వస్తున్నారు. మాస్టర్ తిరుప్పూర్ వచ్చిన ప్రతీసారి ఈరోడ్ లో ఖచ్చితముగా ఆగేవారు. 4000 చ.అ. వైశాల్యమున్న శాశ్వత వంట శాల మరియు భోజన శాల నిర్మాణ పనులు 2010లో ప్రారంభమయ్యింది. మాస్టర్ మే, 14, 2011 న తిరుప్పూర్ కి వెళుతూ ఇక్కడికి వచ్చారు. వారు నూతన వంట శాల మరియు భోజన శాల ప్రారంభించి సత్సంగ్ ఇచ్చారు.

ఆశ్రమములో స్నాన గదులు, జెనెరేటర్ గది, గెస్ట్ రూమ్, సెక్యూరిటీ రూమ్, పిల్లల ఆట స్థలము లాంటి సదుపాయాలు ఉన్నాయి. ప్రతి ఆదివారము ఈరోడ్ సెంటర్ నుండి దాదాపు 200 మంది అభ్యాసీలు సత్సంగ్ కు హాజరవుతారు. మూడు నెలల కొకసారి పూర్ణ దిన కార్యక్రమానికి, కరుమాందమ్ పాళ్యము, అర్చలూర్, భవానీ, పెరుందోరై, గోబి, కవిందపాడి, సత్యమంగళము మరియు పల్లిపాళ్యము నుండి అభ్యాసీలు వస్తారు. పెరుగుతున్న అభ్యాసీలకు సరిపడేలా ఒక కొత్త ధ్యాన మందిరానికై ప్రాణాళిక చేస్తున్నారు.





To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2013 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.